## నిత్యనూతన కల్పనే కళ

చిన్ననాటి నుంచి మూర్తి చిత్రాలు వ్రాయడంలో ఎక్కువ ఆసక్తి చూపేవాడు "పికాసో", స్వతంత్రించి ఒక రూపకల్పన చేయడమంటే అతనికి ఇష్టముండేదికాదు.

కొత్తగా వచ్చిన ఆర్టుమాష్టరు విద్యార్థుల కోసం ఒక చిత్రప్రదర్శనం ఏర్పాటు చేశాడు, ఆయనకు పికాసో అంటే అభిమానం ఎక్కువ. ఏమైనా ఆ ప్రదర్శనలో పికాసోకు బహుమానం రాలేదు.

బహుమతి పొందిన చిత్రాల్ని తర్కించి తర్కించి చూశాడు పికాసో. మరునాడు బడికి పోడానికి అతని ముఖం చెల్లింది కాదు.

మూడవనాడు ఆర్టు మాష్టరుగారే 'పికాసో' యింటికి వచ్చారు. ఆయనగారిని చూడ



గానే 'పికాసోకు' దుఃఖం పొంగుకొచ్చింది.

మాష్టరుగారు అతన్ని దగ్గరకు తీసుకొని ఓదారుస్తూ:

"ప్రపంచం, పురోగమన శీలమైనది నాయనా! దానితో పాటు పురోగమించజాలని ప్రతి వస్తువూ పాతబడి తేజోహీనమై పోతుంది.

"నీవు ఎల్లప్పుడూ ఒకే విషయాన్ని, ఒకే విధానాన్ని పట్టుక్కొని కూచోక ప్రపంచంతో పాటు పురోగమించాలి!!

లేకపోతే నీ గచనా వస్తువు పురాతనమై తేజోహీనమై పోతుంది "

నూతన కల్పనకు పికాసోను పోత్సహించి న అద్భుత సందేశం అదే."

—అంట్యాకుల పైడిరాజు

చిత్రకారుడు కవి'

## ...కాలమ్ దాటని కథలు

### మరో సంస్కర్త

రోడ్డువెంట వస్తుంటే ఒక ఫియట్ కారు సడెన్ బ్రేకుతో నా పక్కన ఆగింది. కారులో కూచున్న పెద్ద మనిషి "తమ్ముడూ ఎందాక?" అన్నాడు. అతను మహా సర్దా అయిన లక్షాధికారి. ఎదుటివాడి కష్టాలన్ని చూస్తే ఆదుకోకుండా ఆగలేని హార్ట్ వీక్ మనిషి. ఒకసారి హార్టు ఎటాక్ కూడా వచ్చింది. ఒకానొక పల్లెలో పేద కుటుంబంలో పుట్టి కేవలం రైలు ఛార్జీలతో పట్నంవచ్చి స్వయంశక్తి మీద చిన్న వ్యాపారం పెట్టి, పెద్ద వ్యాపారియై లక్షలు గడించి వ్యాపారం తన వద్ద పనిచేసేవారికి అంకితంచేసి, హాయిగా వున్నాడు. కాలం దాటిపోతోంది. అసలు పాయింటుకొద్దాం. కారు దోరు తీస్తూ నన్ను, సీటులో కూచోమన్నాడు. కూచున్నాను. "తమ్ముడూ! హరిశ్చంద్రలో మాయా మేయ జగంబు నిత్యమని పద్యం కావాల్సి వచ్చింది కొంచెం రాసియ్యి" అన్నాడు ఒక కాయితం యిచ్చి.

ఇప్పుడా పద్యం ఎందుకు? హాయిగా సంపాయించావు. కొడుకు అమెరికాలో డాక్టరు. కూతుళ్ళు ముగ్గురూ చదువుకుని పెళ్ళిళ్ళు చేసుకుని దేశ దేశాలలో వున్నారు" అన్నాను.

"విదేశాలలో వున్నారు కాని ఒక దేశం దెబ్బతిన్నది. మూడోఅమ్మాయిని మేనల్లుడికిచ్చాను. వారు విడాకులు కోరారు. అతను మరోపిల్లను పెళ్ళి కూడా చేసుకున్నాడు" అన్నాడు దాపరికం లేకుండా.

అసలే హార్ట్ఎటాక్ వచ్చిన మనిషి. యీ దెబ్బకు దిగాలు పడిపోయి షాకు ఎలా తట్టుకున్నాడా? అని ఆశ్చర్యం వేసింది.

"అన్నా! నువ్వు అది మనసులో పెట్టుకుని..." అని ఏదో వేదాంతం చెబుదామని ప్రారంభించాను. కాని ఆయన పెద్ద నవ్వు నవ్వి.

" ఇటువంటివాటికి కుంగిపోయే యుగం పోయింది తమ్ముడూ! యిలాంటి వాటికి తల్లిదండ్రులు మంచాల పడడం. దెబ్బతిన్న పిల్లలు జీవితాలను ముగించాలనుకోడం లాంటి రోజులు పోయాయి. బిడ్డను వెంటనే నా కొడుకుదగ్గరకు అమెరికాపంపాను. అక్కడ "ఎంబియే" చదువుతోంది. వుద్యోగం రాగానే మరో కుర్రాణ్ణి పెళ్ళి చేసుకుంటుంది" అన్నాడు ఈజీగా.

మరో సంఘ సంస్కర్త పుట్టాడని మనసులో అనుకుని అభినందించాను. ఎదురుగా బుక్ షాపులో వీరేశలింగం కాలెండరు నవ్వుతోంది. పురుషుల దౌర్జన్యానికి బానిసలై మగ్గే ఎంతోమంది అసహాయులకు ఆశాజ్యోతి యీ సంఘటన. ఆత్మహత్యలకు ఆనకట్ట.

చెరువు ఆంజనేయశాస్త్రి

## చెవిటి

భోజనంచేసి వీధి అరుగుమీద కూర్చున్న చెవిటి చంద్రయ్యకి వరహాలరావు గారి వసారాలో జనం గుమిగూడి ఉండటం కనిపించింది. ఆత్రంగా వెళ్ళి చూశాడు చంద్రయ్య. అక్కడ మట్టూ నాలుగైదు వరసలు జనం నిలబడి వున్నారు. వాళ్ళందర్నీ మెల్లి మెల్లిగా నెట్టుకొని తోసుకొని లోపల వరసలోకి వెళ్ళాడు చంద్రయ్య. లోపల ఒక వరస జనం కూర్చొని వున్నారు. ఒకప్రక్క కుర్చీలో వరహాలరావు గారు కూర్చున్నారు.

ఎదురుగా ఒక జంగం వ్యక్తి శంఖం ఊదుతున్నాడు. శంఖాన్ని నోట్లో నుంచి బయటకు తీయకుండా ఎంత సేపు దమ్ము పట్టి ఊదగలడోనని పందాలు కాస్తున్నారు. రెండు, మూడు, నాలుగు, ఐదు రూపాయలు వచ్చి పడుతున్నాయి. వరహాలరావు గారు పది రూపాయల



కాగితం బల్లమీద వుంచారు. వరహాలరావు గారి అబ్బాయి ఎలక్ట్రానిక్ వాచీ టైం చూస్తు న్నాడు. యాభై సెకండ్లు దాటాలని పందెం.

మొదటిసారి ఇరవై ఐదు సెకండ్లు, తర్వాత ముప్పై, తర్వాత నలభై సెకండ్లు - ఇలా దమ్ము పట్టి శంఖం ఊదుతున్నాడు జంగం. ఇంక అంతకన్నా దమ్ముపట్టలేక పోతున్నాడు. మళ్ళీ పట్టుబట్టి ప్రయత్నించాడు. అందరూ బరువు గుండెల్తోనిశ్శబ్దంగా తదేకంగా చూస్తున్నారు జంగం వైపు. చూసిచూసి విసిగిపోయిన చంద్రయ్య—నేను యాభై రూపాయలు పందెం కడతా. నువ్వు ఎంత తన్నుకు వచ్చినా దాన్ని కొరకలేవు— అనటంతో జనం అంతా ఒక్కసారి దిగ్భ్రాంతిచెంది తర్వాత ఈ లోకంలోకి వచ్చారు నవ్వుల మధ్య.

డాక్టర్ సుమన్‌బాబు